## క్లుప్తంగా

### డీఈఓపై చర్య తీసుకోవాలి



**మహబూబాబాద్ రూరల్:** ప్రైవేట్ విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావుపై చర్య తీసుకునేవిధంగా సిఫారసు చేయాలని కోరుతూ ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజు నియంత్రణ కమిటీ ఏర్పాటుకు కృషి చేసి ఫీజుల దోపిడీని నియంత్రించే విధంగా చర్య తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్ కుమార్, అధ్యక్షుడు మాగం లోకేష్, సహాయ కార్యదర్శి మేక వెంకటేష్, పట్టణ కార్యదర్శి చెలువురి వికాస్, తదితరులు పాల్గొన్నారు.

### వేతనాలు చెల్లించాలి

**దంతాలపల్లి:** గ్రామాల పరిశుభ్రతే ధ్యేయంగా విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలని సామాజిక విద్యావేత్త సేను రాజేష్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల దగ్గరికి వెళ్లి వారికి చల్లని పానీయాలు అందించారు. అనంతరం వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. 10నెలల నుంచి జీతాలు రావడంలేదన్నారు.

### మోడల్ హాస్టల్‌ను ప్రారంభించాలి

**డోర్నకల్:** డోర్నకల్ మండలం చిలుకోడు శివారు మోడల్ స్కూల్ హాస్టల్‌ను వెంటనే ప్రారంభించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకుడు గుగులోత్ సూర్యప్రకాశ్ డిమాండ్ చేశాడు. చిలుకోడు మోడల్ స్కూల్ హాస్టల్ భవనం ఎదురుగా బాలికలకు హాస్టల్ సేవలు అందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఐదేళ్ల క్రితం పూర్తయిన భవనంతోపాటు వస్తు సామగ్రి శిథిలమవుతుండటంతో వెంటనే హాస్టల్ సేవలను ప్రారంభించాలని డిమాండ్ చేశాడు. కార్యక్రమంలో నాయకులు సింహాద్రి, రాజేష్, నేహ, అనిత, తదితరులు పాల్గొన్నారు.

### అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

**డోర్నకల్:** మండలంలోని చాప్లాతండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు రెండోరోజు శిక్షణా కార్యక్రమం కొనసాగింది. డోర్నకల్ ప్రాజెక్ట్ పరిధిలోని డోర్నకల్, కురవి, గార్ల మండలాల్లో 35 కార్యకర్తలకు ఒక బ్యాచ్ చొప్పున విడదీసి మూడు రోజులపాటు శిక్షణ ఇస్తున్నట్లు సీడీపీఓ ఎల్లమ్మ తెలిపారు. శిక్షకురాలిగా వెంకటరమణ వ్యవహరిస్తుండగా కార్యక్రమంలో సీడీపీఓతోపాటు సూపర్‌వైజర్లు గోపమ్మ, శారత, నీరజ, రమణమ్మ, వెంకటలక్ష్మి సంపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

### కార్మికుల ప్రయోజనాల కోసం పనిచేయాలి

**బయ్యారం:** పెంకు కార్మికుల ప్రయోజనాల కోసం కార్మిక సంఘం నాయకులు పనిచేయాలని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ టైల్స్ వర్కర్స్ జాతీయ అధ్యక్షుడు మరికుర్తి ఏసు అన్నారు. శుక్రవారం బయ్యారంలో నిర్వహించిన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు ఏపూరి వీరభద్రం, శ్రీధర్, బాలమల్లు, రాజు, పాష, రవీందర్, సోమిరెడ్డి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

### గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడి మృతి

**నెల్లికుదురు:** గుండెపోటుతో ప్రధానోపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన ఇనుగుర్తి మండలం చిన్నముప్పారం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కదిరే నరేష్ (40) ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా అదే మండలం పెద్దతండాలో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో అనారోగ్య బారిన పడి నరేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండెపోటుకు గురై మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య శిరీష, కుమారుడు అగస్త్య నందన్, కూతురు అద్వైత ఉన్నారు.

### వనభోజనం



**గూడూరు:** మండల కేంద్రంలోని యాదవనగర్ గొల్లకురమలు శుక్రవారం వనభోజనాలకు కుటుంబ సమేతంగా వెళ్లారు. వర్షాలు సమృద్ధిగా పడి పాడి పంటలతో, పిల్లా పాపలతో చల్లంగా ఉండాలని కప్పతల్లి కోలాటమాడుతూ వరుణ దేవుడిని వేడుకున్నారు.

# యోగాతో మానసిక ప్రశాంతత

**మహబూబాబాద్ అర్బన్:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పాలబిందల మల్లయ్య, రవీందర్‌గుప్తా, సుధాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. భారత వికాస్ పరిషత్, మిత్ర వాకర్స్ ఆధ్వర్యంలో యోగా వేడుకలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని నవోదయ పాఠశాలలో కిరణ్మయి విద్యార్థులతో యోగా సాధన చేయించారు.

**డోర్నకల్:** డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం యోగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీఐ బి.ఉపేందర్‌రావు ఆధ్వర్యంలో పలు యోగాసనాలు సాధన చేశారు.

**మరిపెడ:** యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని సీఐ హతీరాంనాయక్ అన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో యోగా చేశారు. కార్యక్రమంలో ఎస్సైలు సంతోష్‌కుమార్, ఝాన్సీ, విజయ్‌రాం, ధ్యాన శిక్షకులు నరేందర్, జనార్దనాచారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**మహబూబాబాద్ రూరల్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండలంలోని కంబాలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో శుక్రవారం ఉపాధ్యాయులు యోగా ఆసనాలు చేయించారు.

**కురవి:** మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ ఆవరణలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్వాల కార్తీక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే కొత్తూరు(జీ) శివారు తాట్య తండాలో పలు సామాజికసేవకుడు వినోద్ కుమార్ విద్యార్థులతో యోగా చేయించారు.

**బయ్యారం:** బయ్యారం పోలీస్‌స్టేషన్‌లో బయ్యారం, గార్ల పోలీసుల ఆధ్వర్యంలో యోగా డే నిర్వహించారు. ఈసందర్భంగా గార్ల ఎస్సై జీనత్‌కుమార్, బయ్యారం అదనపు ఎస్సై మౌలానా మాట్లాడారు.

**దంతాలపల్లి:** యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని దాట్ల జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం కృష్ణయ్య అన్నారు. పాఠశాలలో విద్యార్థులతో యోగాసనాలు వేయించారు. అలాగే మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలో సిబ్బందితో యోగాసనాలు వేయించినట్లు ఎంపీడీఓ వివేక్‌రామ్ తెలిపారు.

**పెద్దవంగర:** యోగాతో పలు ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చని గంట్లకుంట పల్లె దవాఖానా వైద్యురాలు దుప్పటి హరిప్రియ అన్నారు. గంట్లకుంట ప్రాథమికోన్నత పాఠశాలల్లో పిల్లలతో కలసి ఆమె యోగా సాధన చేశారు.

**కేసముద్రం:** కేసముద్రంస్టేషన్ జెడ్పీహైస్కూల్, కేసముద్రంవిలేజ్‌లోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఇనుగుర్తి మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్యులు యోగాపై అవగాహన కల్పిస్తూ, ఆసనాలు వేయించారు.

**గార్ల:** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు యోగా ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం కోటేశ్వరి మాట్లాడారు.

**తొర్రూరు:** యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తొర్రూరు సీఐ సంజీవ అన్నారు. డివిజన్ కేంద్రంలో ఎస్సైలతో పాటు పోలీస్ సిబ్బందితో యోగాసనాలు చేశారు.



మహబూబాబాద్ అర్బన్: యోగా చేస్తున్న ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు



మహబూబాబాద్ రూరల్: కంబాలపల్లి హైస్కూల్‌లో..



మరిపెడ: యోగాలో చేస్తున్న సీఐ హతీరాంనాయక్, తదితరులు



డోర్నకల్: యోగా చేస్తున్న పోలీసులు



బయ్యారం: పోలీస్‌స్టేషన్‌లో ..



గార్ల: ఆశ్రమ పాఠశాలలో..



కురవి: సిద్ధార్థ పాఠశాలలో..



కేసముద్రం: శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో..



పెద్దవంగర: యోగా చేస్తున్న విద్యార్థులు

### విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు

**నెహ్రూసెంటర్:** హోటల్ మేనేజ్‌మెంట్‌లో డిప్లొమా లేదా డిగ్రీ చేసి, హోటల్ ఫుడ్ బేవరేజెస్ సర్వీస్ చేసి అనుభవం కలిగిన అభ్యర్థులకు తెలంగాణ ప్రభుత్వరంగ సంస్థ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ ద్వారా జపాన్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆర్‌డీఎస్‌వీ రామకృష్ణ శుక్రవారం తెలిపారు. 22నుంచి 27 ఏళ్ల వయసు పాస్‌పోర్టు కలిగి ఉండాలన్నారు. నెలకు రూ. లక్ష నుంచి రూ. 1.5 లక్షల వరకు ఆకర్షణీయమైన ప్యాకేజీతో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.టీఓఎంసీఓఎం.తెలంగాణ.జీఓవీ.ఇన్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని, వివరాలకు 81252 51408 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

### ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శిగా ఎల్లయ్య

**నెహ్రూసెంటర్:** ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శిగా మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన కొండ్రె ఎల్లయ్య ఎన్నికయ్యారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన సంఘం జాతీయ కార్యవర్గ సమావేశంలో ఎన్నికను ప్రకటించినట్లు ఎల్లయ్య శుక్రవారం తెలిపాడు.

### స్కాలర్‌షిప్‌నకు ఎంపిక

**కురవి:** జటధరా ఎడ్యుకేషనల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఎస్సెస్సీ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నిర్వహించిన సూపర్-20 స్కాలర్‌షిప్ పరీక్షలో మండలంలోని నేరడ మోడల్ స్కూల్ విద్యార్థి కొండ సాయికుమార్ ప్రతిభ చాటి స్కాలర్‌షిప్‌నకు దక్కించుకున్నాడు. ఈ మేరకు శుక్రవారం పాఠశాలలో విద్యార్థికి స్కాలర్‌షిప్ కిట్‌ను ప్రిన్సిపాల్ ఆర్.అరుణ చేతులమీదుగా శుక్రవారం అందజేశారు.

### ఎన్‌ఎంఎంఎస్‌కు..

**నెల్లికుదురు:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు టి.అక్షయ, బి.లుతిక కేంద్ర ప్రభుత్వ ఎన్‌ఎంఎంఎస్‌లో స్కాలర్ షిప్‌నకు ఎంపికయ్యారని హెచ్‌ఎం రవి శుక్రవారం తెలిపారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం



మహబూబాబాద్ రూరల్: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

**మహబూబాబాద్ రూరల్:** కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు గంధసిరి శ్రావణ్, ప్రధాన కార్యదర్శి జీలుగుల భాస్కర్ విమర్శించారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ శుక్రవారం దహనం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల ద్వారా 23లక్షల మంది విద్యార్థులు నష్టపోయారన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ పుప్పాల కమలేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టకంటి నరేష్ రెడ్డి, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నూనావత్ రాజేష్, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు గాడిపల్లి చరణ్ కుమార్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల చరణ్ గౌడ్, టౌన్ ప్రధాన కార్యదర్శి నూనావత్ పవన్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ సాయితేజ పాల్గొన్నారు.

**బాధ్యులను శిక్షించాలి**

**కొత్తగూడ:** నీట్ పేపర్ లీకేజీ బాధ్యులను కఠినంగా శిక్షించాలని సీపీఐ(ఎంఎల్), ప్రజాపంథా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాయం చిన్న చంద్రన్న డిమాండ్ చేశాడు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో గడ్డం సదానందం, కంగాల పాపయ్య పాల్గొన్నారు.

**నెల్లికుదురు:** నీట్ పేపర్ లీకేజీని నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో శుక్రవారం ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు.

**గార్ల:** ఏఐసీసీ పిలుపు మేరకు నీట్ పరీక్ష రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం గార్లలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, భూక్యా నాగేశ్వరరావు, శంషాద్‌బేగం, పృథ్వీరాజ్, శ్రీకాంత్, బాబూలాల్ పాల్గొన్నారు.

# 'సమాజంలో ఆడ పిల్లలకు రక్షణ లేదు'

**మరిపెడ రూరల్:** నేటి సమాజంలో ఆడపిల్లలకు రక్షణ లేకుండా పోతుందని, ఇంకా లింగ వివక్షత చూపుతున్నారని మహబూబాబాద్ జిల్లా మహిళ సాధికారిత కేంద్రం జెండర్ నలమాస అరుణ అన్నారు. మండలం బీచ్‌రాజ్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని జర్పులతండాలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావ్, బేటీ పడావ్ కార్యక్రమంపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా అరుణ మాట్లాడుతూ.. ఆడపిల్లల పట్ల లింగ వివక్షతను విడనాడి అమ్మాయిలను కూడా అబ్బాయిలతో సమానంగా చూడాలన్నారు. ఆపదలో ఉన్న ప్రతి అడపిల్లలు హెల్ప్‌లైన్ నంబర్స్ 1098, 181, 100, 1930 కాల్ చేసి జరిగిన విషయాన్ని నిర్భయంగా చెప్పాలను సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లెనిల్, ఫీల్డ్ అసిస్టెంట్, అంగన్‌వాడీ టీచర్లు, మహిళా సాధికారత కేంద్రం బృందం సౌజన్య, సంధ్యారాణి పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మహిళలు

# మరోచోట భూమి కేటాయించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న బాధిత రైతులు

**మరిపెడ రూరల్:** మండలంలోని బుర్హాన్‌పురంలో బృహత్ పల్లెప్రకృతి వనం కోసం సేద్యం చేస్తున్న భూమిని తీసుకున్న ప్రభుత్వం మరో చోట భూమిని కేటాయించాలని భూమిని కోల్పోయిన బాధిత రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు మండలంలోని బుర్హాన్‌పురంలోని బృహత్ పల్లె ప్రకృతి వనం ఎదుట బాధిత రైతులు హక్కు పత్రాలను చేతబూని శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేసేందుకు భూమ లింగయ్య, భూమ సాలయ్యలకు చెందిన సర్వే నంబర్ 161/7లోని ఎకరం పది గుంటల వ్యవసాయ భూమిని తీసుకుని, దానికి బదులు మరో చోట భూమిని కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. కానీ ఇప్పటికి భూమి కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వారు వాపోయారు. బాధిత రైతుల వెంట వీరయ్య, శ్యాంసుందర్‌రెడ్డి, వీరబాబు, వెంకన్న, ఉప్పలయ్య పాల్గొన్నారు.

## మహిళల భద్రతే లక్ష్యం

**మహబూబాబాద్ అర్బన్:** మహిళల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని షీటీం ఎస్సై సునంద అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని ఈదులపూసపల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తులతో ఫోన్‌కాల్స్, తెలియని లింకులను ప్రెస్ చేయవద్దన్నారు. సైబర్ క్రైంతో బ్యాంకు అకౌంట్‌లో నుంచి డబ్బులు పోతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కి ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వీరయ్య, ఉపాధ్యాయులు కామేశ్వర్‌రావు, స్వరూపరాణి, ఏఎస్సై ఆనందం, ఉమెన్ పీసీ అరుణ, ఇతర సిబ్బంది సుప్రజ, జ్యోత్స్న, రేణుక పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై సునంద

# జయశంకర్‌సార్‌కు ఘన నివాళి



మహబూబాబాద్ అర్బన్: పూలమాల వేస్తున్న డోలి సత్యనారాయణ, తదితరులు



నెహ్రూసెంటర్: నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



గార్ల: జయశంకర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు



పెద్దవంగరలో..



తొర్రూరులో..



కేసముద్రం: ఇనుగుర్తిలో..

తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ.. 1969 తెలంగాణ ఉద్యమం నిర్వీర్యం తరువాత మళ్లీ ఉద్యమానికి ఆద్యం పోసింది జయశంకర్ అన్నారు. ఉద్యమాలతోనే కాకుండా భావజ్వాల వ్యాప్తి ద్వారా కూడా తెలంగాణ వస్తుందని, అనేక ఉద్యమాలు, సభలు నిర్వహించి అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ సాధించిన ఘనత జయశంకర్ సార్‌కే దక్కుతుందన్నారు. - సాక్షి నెట్‌వర్క్

## సంక్షిప్త సమాచారం

**సన్మానం**

**మహబూబాబాద్ రూరల్:** కాంగ్రెస్ పార్టీ అర్బన్ ఉపాధ్యక్షుడిగా నియమితులైన భట్టు దేవిసింగ్‌ను జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎండి.హరుణ్, బోనగిరి వేణుగోపాల్ శుక్రవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు వెంకన్న, పరశురాములు, వెంకన్న, సురేష్, వీరన్న, పాల్గొన్నారు.

**బ్యాగుల పంపిణీ**

**నెల్లికుదురు:** మండలంలోని నల్లగుట్ట తండా పరిధిలోని ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు బ్యాగులు, షూ, టై బెల్టులు, వాటర్ బాటిళ్లు, నోట్ బుక్స్, పెన్నులను మాజీ సర్పంచ్ బీముడు, హెచ్‌ఎం బాలరాజు, హచ్యా నాయక్, పంచాయతీ సెక్రెటరీ సునీత అందించారు.

**'పొంగులేటి'ని కలిసిన బాధితులు**

**బయ్యారం:** తమ వద్ద డబ్బులు తీసుకొని ఉడాయించిన బయ్యారానికి చెందిన వ్యాపారి కైరంకొండ గణేశ్ నుంచి డబ్బులు ఇప్పించాలని కోరుతూ శుక్రవారం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బాధితులు హైదరాబాద్‌లో కలిశారు. కార్యక్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

**ఆన్‌లైన్ సేవలు ప్రారంభం**

**గార్ల:** గార్లలోని పీఏసీఎస్ కార్యాలయంలో అన్నిరకాల ఆన్‌లైన్ సేవలు ప్రారంభించామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ సీఈఓ సింగు వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. ఆన్‌లైన్ సేవల్లో ఆధార్‌కార్డు, పాన్‌కార్డుల డౌన్‌లోడ్, సిబిల్ స్కోర్ ఈ-శ్రమ్ వంటి సేవలు ఉంటాయని వెల్లడించారు.

**ఉద్యోగ విరమణ**

**కేసముద్రం:** మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామ జెడ్పీ హైస్కూల్‌లో పనిచేసిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చింతకుంట్ల కుమార్ పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం ఘనంగా సన్మానించారు.

**నివాళి**

**గార్ల:** సీపీఎం సీనియర్ నాయకుడు దొడ్ల వీరయ్య(58) శుక్రవారం బుద్దారం గ్రామంలో గుండెపోటుతో మృతిచెందాడు. సీపీఎం జిల్లా నాయకులు కందునూరి శ్రీనివాసరావు, భట్టు లక్ష్మయ్య, ఈశ్వర్‌లింగం, పెద్దవెంకటేశ్వర్లు, లోకేశ్వరరావు నివాళులర్పించారు.

### వితంతువులపై వివక్ష చూపొద్దు

**తొర్రూరు:** వితుంతులపై వివక్ష రూపుమాపాలని బాలవికాస మేనేజర్ వై.రమా అన్నారు. శుక్రవారం మండలంలోని వెలికట్టె గ్రామంలో బాలవికాస సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 23న అంతర్జాతీయ వితంతువుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కార్యక్రమం చేపట్టారు. రమ, శైలజ, శోభారాణి, సరిత పాల్గొన్నారు.

### హామీని నిలబెట్టుకోవాలి

**గూడూరు:** ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి దివ్యాంగులకు, వృద్ధులకు పింఛన్ పెంచుతామన్న హామీని నిలబెట్టుకోవాలని వీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ప్రభాకర్ పాల్గొన్నారు.



# సీపీఐ అభ్యర్థులను గెలిపించాలి



**నెహ్రూసెంటర్:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల పక్షాన పోరాడే సీపీఐ ప్రజలు ఆధరించి ప్రాతినిధ్యం కల్పించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్‌సారథిరెడ్డి అన్నారు. పార్టీ మండల సమితి సమావేశం బానోత్ లింగ్యానాయక్ అధ్యక్షతన వీరభవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా అజయ్‌సారథిరెడ్డి మాట్లాడుతూ.. సర్పంచ్, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునందించి నిధులు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి తండా సందీప్, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, కొమ్ము నారాయణ, తండ సతీష్, తేజావత్ శ్రీనివాస్, వెంకన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు.